


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
సోమవారం 14 అక్టోబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# ముదిరిన లొల్లి

దసరా వేడుకల్లో మరోసారి బయట పడిన గ్రూపు రాజకీయాలు

కాంగ్రెస్ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో లేదంటూ ప్రకాశ్‌రెడ్డి వర్గం గొడవ

రేవూరి వర్గీయులను చితకబాదిన కొండా అనుచరులు.. అదుపులోకి తీసుకున్న పోలీసులు

గీసుగొండ పోలీస్ స్టేషన్‌కు ఆటోలో వెళ్లిన మంత్రి సురేఖ

సీఐ కుర్చీలో కూర్చొని పోలీసులపై పెత్తనం.. డీసీపీ, ఏసీపీ, సీఐపై చర్య తీసుకోవాలని డిమాండ్

-2లో









## ఘనంగా దశకంఠుడి దహనం

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఉమ్మడి జిల్లా ప్రజలు ఉత్సాహంగా దసరా పండుగను జరుపుకున్నారు. పాలపిట్టను దర్శించుకొని జమ్మి చెట్టు వద్ద పూజలు చేసి జమ్మి ఆకును కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులకు ఇచ్చి అలయ్ బలయ్ తీసుకున్నారు. ఆయా చోట్ల పేల్చిన బాణసంచాలతో ఆకాశంలో తారాజువ్వలతో హరివిల్లు విరిసింది. రావణాసురుల ప్రతిమలకు నిప్పంటించి దహ నం చేశారు. పర్వతగిరిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బొడ్రాయి వద్ద, జమ్మి పూజలో పాల్గొని జమ్మి పూజలు నిర్వహించారు. జనగామలోని బతుకమ్మకుంట వద్ద నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. హనుమకొండలోని సిద్ధేశ్వరాలయ ప్రాంగణంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నగర ప్రజలు రావణవధ తిలకించడానికి వచ్చారు. వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో ఏర్పాటు చేసిన దసరా వేడుకలు అంబరాన్నంటాయి. మైదానం ప్రజలతో కిక్కిరిసిపోయింది. ఆటా-పాటా, బాణసంచాల మోతతో ఉర్సు గుట్ట దద్దరిల్లింది. గ్రేటర్ వరంగల్ నగరంలోని 20వ డివిజన్ పద్మనగర్ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో రావణవధ నిర్వహించగా, ప్రజలతో కిక్కిరిసిపోయింది.

# ముదిరిన లొల్లి

కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు ముదిరి పాకానపడింది. కొద్ది నెలలుగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మధ్య చేరికల విషయమై మొదలైన గొడవ పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న నేపథ్యంలో దసరా వేడుకలు మరింత ఆజ్యం పోశాయి. పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు గొడవకు దారి తీశాయి. కొండా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో లేదని రేవూరి వర్గం గొడవకు దిగింది.

ఫలితంగా ఇరువర్గాల మధ్య నెలకొన్న ఘర్షణ దాడికి దారితీసి పోలీస్ స్టేషన్‌కు చేరింది. తమ అనుచరులను అరెస్ట్ చేసి కొడతారా? అంటూ మంత్రి సురేఖ పోలీస్ స్టేషన్‌కు రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సీఐ కుర్చీలో కూర్చొని బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా హామీతో అక్కడి నుంచి వెళ్లిపోయింది.

గీసుగొండ, అక్టోబర్ 13డివిజన్ ధర్మారంలో శనివారం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా వర్గీయులుగా చెలామణి అవుతున్న బండి రాజ్‌కుమార్, ముస్కు సురేశ్, కూస రాజ్‌కుమార్, చౌడు శివప్రసాద్, ముస్కు రాజుకుమార్, చుంచు రాజు, మహేశ్వర్, వంశీ మంత్రి సురేఖ, మురళీధర్‌రావు ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వర్గీయులు పిట్టల అనిల్, పిట్టల భాను ఎమ్మెల్యే ఫొటో ఎందుకు పెట్టలేదని గొడవకు దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. స్థానికులు కల్పించుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్ది సేపటికే కొండా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫెక్సీలను చించివేయటంతో పిట్టల అనిల్,భానుపై దాడిచేసి చితకబాదారు. గాయాలపాలైన పిట్టల అనిల్‌ను ఆదివారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరామర్శించారు. ఆ సమయంలో గ్రామంలో మళ్లీ గొడవలు కాకుండా ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం అనిల్, భాను కొండా వర్గీయులైన ఎనిమిది మందిపై గీసుగొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బండి రాజ్‌కుమార్, ముస్కు సురేశ్, కూస రాజ్‌కుమార్, చౌడు శివప్రసాద్, ముస్కు రాజ్‌కుమార్, చుంచు రాజును పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కొట్టారు. అందులో ముగ్గురు భవాని మాల వేసుకున్నారని, వారిని వదిలిపెట్టాలని కొండా వర్గానికి చెందిన గోపాల నవీన్‌రావు కోరారు. అయినా వినకుండా వారిని స్టేషన్‌లోనే ఉంచటంతో ఈ విషయాన్ని మంత్రి సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సురేఖ డీసీపీ రవీందర్, మామునూరు ఏసీపీ తిరుపతికి ఫోన్ చేసినా పట్టించుకోకపోవడంతో మంత్రి సూచన మేరకు ఆమె వర్గీయులు ఎల్ రాజు, క్రాంతికుమార్, వంశీ, రంజిత్ ఆధ్వర్యంలో ధర్మారంలో ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న గీసుగొండ సీఐ మహేందర్, మామునూరు ఏసీపీ తిరుపతి అక్కడికి చేరుకొని అనుమతి లేకుండా ధర్నా చేస్తే కేసులు పెడతామని హెచ్చరించడంతో వారు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**ఆటోలో పోలీస్ స్టేషన్‌కి..**

పోలీసులు మాట వినడం లేదని ఆగ్రహించిన మంత్రి కొండా సురేఖ గీసుగొండకు బయల్దేరారు. ధర్మారం వద్ద ధర్నా చేస్తున్న క్రమంలో ట్రాఫిక్ జామ్ కావడంతో మంత్రి కాన్వాయ్ దిగి నడుచుకుంటూ ధర్నా చేస్తున్న వారి వద్దకు చేరుకున్నారు. వారితో కలిసి ఆటోలో గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. తన వర్గీయులను పోలీసులు కొట్టిన దెబ్బలు చూసి ఆవేశంతో ఊగిపోయిన మంత్రి సురేఖ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిని ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు.

వారి కష్టంతోనే పరకాలలో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి గెలిచాడని గొడవకు దిగారు. గాయాలైన పిట్టల అనిల్‌ను స్టేషన్‌కు తీసుకొని రావాలని పట్టుబట్టారు. అలాగే తమ వారిపై దాడి చేసిన డీసీపీ రవీందర్, ఏసీపీ తిరుపతి, సీఐ మహేందర్‌ను బదిలీ చేసి వారిపై చర్యలు తీసుకునే వరకు ఇక్కడే ఉంటానని పోలీస్‌స్టేషన్‌లో కూర్చున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని డీసీపీ మంత్రికి చెప్పినా ఆమె అక్కడే ఉండడంతో కొండా వర్గీయులు భారీ సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

విషయం తెలుసుకున్న వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మంత్రి సురేఖతో మాట్లాడారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో మంత్రి అక్కడి నుంచి వెళ్లిపోయారు. బయటకు వచ్చిన మంత్రి సురేఖతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు యత్నించగా ఆమె చెప్పేదేమీ లేదంటూ వెళ్లిపోయారు. ఈ సందర్భంగా కొండా వర్గీయులు 'పోలీసులు డౌన్.. డౌన్.. న్యాయాన్ని రక్షించాలి' అంటూ నినాదాలు చేసినా పోలీసులు ఏమీ చేయలేక చూస్తుండిపోయారు.

**సీఐ కుర్చీలో మంత్రి సురేఖ**

మంత్రి కొండా సురేఖ రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి కనీస ఆలోచన లేకుండా పోలీస్ స్టేషన్‌లో సీఐ కుర్చీలో కూర్చున్నారు. ఏసీపీ, సీఐ మంత్రి ముందు నిలబడి ఆమె అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. డీసీపీ ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుంటే .. మంత్రి మాత్రం సీఐ కుర్చీలో కూర్చొని పోలీసులపై పెత్తనం చేయడం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# కొత్త పాలసీతో ముందుకు వస్తున్న పారిశ్రామిక వేత్తలు

**హైదరాబాద్ :** పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం స్వాగతం పలుకుతోంది. అవసరమైన అన్ని అనుమతులు, భూకేటాయిం పులను త్వరితగతిన మంజూరు చేసేలా చర్యలు చేపడుతోంది. కొత్త పాలసీ విడుదల చేయడంతో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పారిశ్రామిక వేత్తలు కూడా ముందుకు వస్తున్నారు. ప్రస్తుతం భూకేటాయింపులు జరిగిన ముఖ్యమైన కంపెనీల్లో ఇండోనేసియాకు చెందిన మయూర ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ తయారీ పరిశ్రమ నెలకొల్పేందుకు రూ.158.80 కోట్ల పెట్టుబడి ద్వారా 866 మందికి ఉపాధి లభించనుంది. లోహం మెటీరియల్స్ ప్రై.లి.( లిథియం అయాన్ బ్యాటరీ తయారీ పరిశ్రమ) ఏర్పాటు కోసం రూ.502 కోట్ల పెట్టుబడులతో 414 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అమృతాంజన్ హెల్త్ కేర్ లిమిటెడ్ రూ.125.04 కోట్ల పెట్టుబడులతో 142 మందికి, జయదుర్గ హోమ్ డెకర్స్ రూ.114.12 కోట్ల పెట్టుబడులతో 950 మందికి, డ్రోగో డ్రోన్స్ ప్రై.లి రూ.34.63 కోట్ల పెట్టుబడుల తో 300 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

వేగంగా ముందుకు సాగుతున్న అనుమతుల ప్రక్రియ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇటీవల దావోస్, అమెరికా, దక్షిణ కొరియాలో చేపట్టిన పర్యటనలతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. ఇద్దరు నేతలూ తమ పర్యటనలో వివిధ కంపెనీలతో విస్తృతంగా జరిపిన చర్చల ఫలితంగా అనేక సంస్థలు రాష్ట్రంలో తమ కంపెనీలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకువచ్చాయి. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిన కంపెనీలతో పరిశ్రమల శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారికి అవసరమైన భూమిని సమకూర్చే ప్రయత్నం చేస్తోంది. తద్వారా కంపెనీలు తీసుకొచ్చే క్రతువులో కీలక భూమిక పోషిస్తోంది. టీజీఐఐసీ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపన, అనుమతుల ప్రక్రియ వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చే ప్రతి సంస్థకూ టీజీఐఐసీ అండగా ఉంటోంది. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే కంపెనీల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల పాలసీలకు అనుగుణంగా ఉన్న కంపెనీలకు ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు. కంపెనీలకు అందించే ప్రతి గజం భూమి సద్వినియోగం అయ్యేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నా రు. 16 పరిశ్రమలకు మంత్రివర్గ ఉపసంఘం పచ్చజెండా : తెలంగాణలో కొత్తగా పలు పరిశ్రమల స్థాపనకు మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపినట్లు అధికారులు చెబుతున్నారు. 24 పరిశ్రమలపై చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం. ఇందులో 16 కంపెనీలకు ఆమోదముద్ర వేసినట్లు, మరో 8 పరిశ్రమలకు సంబంధించి మరింత సమాచారం అందించా లని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు సమాచారం. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు ప్రోత్సాహంపై కీలక నిర్ణయాలు తీసుకుంది. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక సంస్థలను ఆహ్వానించింది. భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తామని ప్రకటించింది. దీంతో సానుకూలంగా స్పందించిన పలు కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చి తమ ప్రతిపాదనలను ప్రభుత్వం ముందుంచాయి. ఈ ప్రతిపాదనలపై సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కూడిన మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది.వీటిలో ఇప్పటికే ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది,

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

**అహ్మదాబాద్:** ఫ్యాక్టరీ నిర్మాణ స్థలంలో గోడ, మట్టి దిబ్బలు కూలాయి. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది కార్మికులు మరణించారు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. జేసీబీలతో సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను బయటకు తీశారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కడి పట్టణం సమీపంలోని జసల్‌పూర్ గ్రామంలో స్టెయిన్‌లెస్ స్టీల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నారు. శనివారం అక్కడ ట్యాంక్ నిర్మాణం కోసం 16 అడుగుల లోతు గొయ్యి తవ్వారు. అయితే పక్కన ఉన్న గోడ కూలడంతోపాటు మట్టి పెళ్లలు ఆ కూలీలపై పడ్డాయి. దీంతో కూలీలు శిథిలాల కింద చిక్కుకుని మరణించారు. కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. రెండు గంటలపాటు సహాయక చర్యలు చేపట్టారు. తొమ్మిది మంది కూలీల మృతదేహాలను బయటకు తీశారు. గాయపడిన ఒక వ్యక్తిని రక్షించారు. మృతులంతా 20 నుంచి 30 ఏళ్ల వయస్సులని, ఇద్దరు మహిళలు ఉన్నారని పోలీసులు తెలిపారు. మరణించిన వారిలో ఎక్కువ మంది గుజరాత్‌లోని దాహోద్‌కు చెందినవారని, రాజస్థాన్‌కు చెందిన ముగ్గురు కూలీలు కూడా ఉన్నారని చెప్పారు. మరోవైపు గుజరాత్ సీఎంతోపాటు ప్రధాని మోదీ ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రెండు లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ.50,000 పరిహారం ఇవ్వనున్నట్లు పీఎంవో కార్యాలయం పేర్కొంది.

## సహారా ఎడారిలో నీరు

**న్యూఢిల్లీ :** సహారా ఎడారిలో నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతంలో ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తున్నాయి. సహారా ఎడారి మొరాకో దేశంలో విస్తరించి ఉంది. ప్రస్తుతం ఈ ఎడారిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈత చెట్లు, నీటిమడుగుల మధ్య నీటిమడుగులు ఏర్పడ్డాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియా లో సందడి చేస్తున్నాయి. ఆగ్నేయ మొరాకో దేశంలో విస్తరించిన సహారా ఎడారిలో వర్షాలు కురుస్తాయి. అయితే గత సెప్టెంబర్ నెలలో ఈ ప్రాంతంలో కురవాల్సిన వర్షం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. మొరాకో రాజధాని రబాత్ నగరానికి దక్షిణంగా 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న టాగో నైట్ గ్రామంలో గత 24 గంటల వ్యవధిలో 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది.వర్షాలు విస్తారంగా కురవడంతో సహారా ఎడారి ప్రాంతం సముద్రం లాగా కనిపిస్తోంది. ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో సందడి చేయడంతో పర్యాటకులు ఈ ప్రాంతానికి తరలివస్తున్నారు. ఈత చెట్లు, ఖర్జూర చెట్ల మధ్య ఏర్పడిన నీటి గుంతలను చూసి ఆశ్చర్యపోతున్నారు. " ఈ దృశ్యాలను మేము నమ్మలేకపోతున్నాం. సహారా ఎడారిలో ఈ స్థాయిలో వర్షాలకురుస్తున్నాయంటే ఆశ్చర్యంగా ఉంది. గత 50 సంవత్సరాలలో మొదటిసారిగా ఇక్కడ వర్షపాతం నమోదయింది. ఇది మాకు సంభ్రమాశ్చర్యానికి గురిచేస్తోందని" మొరాకో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మెటీరియాలజీ హుస్సేన్ పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో దారుణమైన కరువు ఏర్పడింది. దీంతో రైతులు తమ పొలాలను మొత్తం బీడుగా ఉంచారు. అయితే ఇప్పుడు వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలను తిరిగి సాగు చేసుకుంటామని చెబుతున్నారు.. ఇక భారీ వర్షాలు కురవడం వల్ల అల్జీరియా ప్రాంతంలో 20 మందికి పైగా కన్నుమూశారు. వేలాది ఎకరాలలో ఖర్జూర తోటలు దెబ్బతిన్నాయి. దీంతో ప్రభుత్వం వరద సహాయక చర్యలను చేపట్టింది. జాగోర ? టాటా మధ్య 50 సంవత్సరాలుగా ఎండిపోయిన ఇరిగి అనే సరస్సు రెండుగా నీటితో కనిపిస్తోంది. నాసా విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలలో ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని సంవత్సరాలుగా కరువు తాండవం చేయడంతో.. చాలామంది విదేశాలకు వలస వెళ్లిపోయారు. కొంతమంది రైతులు భూములను అడ్డగోలు ధరలకు అమ్ముకున్నారు. తీరా ఇన్ని సంవత్సరాల తర్వాత వర్షాలు కురవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన నీటి వనరులు జల కళ ను సంతరించుకున్నాయి. అయితే మరి కొద్ది రోజులపాటు ఈ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

# వికలాంగుల నూతన జిల్లా అధ్యక్షుడు ఎన్నిక

**గంగారం అక్టోబర్13 (ప్రజా జ్యోతి) :**



మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం బావురుకొండ గ్రామంని చెందిన వికలాంగుల అధ్యక్షునిగా ఈక నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నరేష్ నియామక పత్రం అందించారు ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఈక నరేష్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో బాధ్యతగా ప్రతి వికలాంగులకు ఏమైనా అవసరం ఉంటే నా వంతు బాధ్యతగా మాట్లాడి ప్రతి సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ మహబూబాబాద్ జిల్లాలో సంఘం బలోపేతం కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు ..

# ఘనంగా దసరా వేడుకలు

**- పలు చోట్ల ఘర్షణలు, తొక్కిసలాటలు**
**- పెద్దాపూర్ దసరా ఉత్సవాల్లో పరకాల ఏసీపీ**





**ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):**

ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు దసరా ఏర్పాట్లను చూసుకున్నారు. గ్రామస్తులంతా ఊరేగింపుగా జమ్మి చెట్టు వద్దకు చేరుకొని జమ్మి పూజ నిర్వహించారు. పలు చోట్ల ఘర్షణలు, తొక్కిసలాటల నడుమ దసరా వేడుకలు జరిగాయి. జంతు బలి సమయంలో పలు చోట్ల తొక్కిసలాటలు జరిగినప్పటికీ ప్రజలు దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. మండలంలోని పెద్దాపూర్ రావణ వధ కార్యక్రంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ పాల్గొన్నారు. రావణ వధ కార్యక్రమంలో ఎలాంటి గొడవలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. ప్రజలు రావణ వధ కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తితో తిలకించారు.

# ఇందిరమ్మ ఇండ్లకు కమిటీలు

**- బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఆగిన ఇండ్లకు మోక్షం**
**- గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సందడి**

**ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):**




గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు కమిటీలు వేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం 11వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని ఎంపీడీవో లు కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్లకు నివేదికలు ఇవ్వనున్నారు. కమిటీలోని సభ్యులు లబ్ధిదారుల ఎంపిక, ఇండ్ల నిర్మాణం, బిల్ ప్రెమెంట్స్ తదితర అంశాలను పరిశీలించనున్నారు. ఈ కమిటీలో గ్రామ ప్రత్యేక అధికారి చైర్మన్ గా ఉంటారు. కమిటీ సభ్యులుగా గ్రామంలోని మహిళా సంఘాల గ్రూప్ నుండి ఇద్దరు సభ్యులు మరియు గ్రామంలో డెవలప్మెంట్ ఆక్టివిటీ, ఆసక్తి గల ముగ్గురిని సభ్యులుగా తీసుకోనున్నారు. ఈ ముగ్గురిలో ఒకరు బిసి సామాజిక వర్గం నుండి మరొకరు ఎస్సి లేదా ఎస్టీ నుండి కమిటీలో తప్పక ఉండేలా చూసుకోవాలి. పంచాయితీ సెక్రెటరీ కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. ప్రతి గ్రామంలో ఎన్నిక కాబడిన సభ్యుల వివరాలను కలెక్టర్ కు నివేదిక ఇచ్చి కమిటీ సభ్యులను ట్రైనింగ్ నిమిత్తం పంపనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 12వ తేదీ వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు అందాయి, కానీ దసరా పండుగ కారణంగా ఏర్పాటు చేయలేక పోయారు. ఈ రోజు సోమవారం కమిటీల ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు ఎంపీడీవో చెప్పారు. దీంతో గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సందడి మొదలు కానుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్ధిదారులు పాత ఇండ్లు కూల్చేసి, ఇండ్లు మొదలు పెట్టి బెడ్ లెవల్ లో నిలిపి వేశారు. వారికి ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఎదురు చూస్తున్నారు. ఉన్న గూడు ఇప్పేసి అప్పటి నాయకుల మాటలు నమ్మి ముగ్గులు పోసిన వారు ఇప్పటికి ప్రభుత్వం నుండి తీపి కబురు కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నూతన కమిటీ సభ్యులైనా మొదటి దశలో వీరిని ఎంపిక చేసి ఆదుకుంటారో చూడాలి..

# భద్రకాళి భద్రేశ్వరుల తెప్పోత్సవంలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర





**వరంగల్ సిటీ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**

ఓరుగల్లు భద్రకాళి శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దసరా పండుగ రోజు హంస వాహన తాటకం మీద నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాశ్వత దాత వద్దిరాజు రవిచంద్ర, కుటుంబ సభ్యులు వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. తెప్పోత్సవ పూజా కార్యక్రమంలో భద్రకాళి భద్రేశ్వర్ల దేవతమూర్తుల విగ్రహాలను, హంస వాహనాన్ని వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యుత్ కాంతి వెలుగుల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సమేతంగా నిజరూప అవతారంలో దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేషు భారతి, దేవాలయం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, మరియు అర్చకులు నాగరాజ్ శర్మ, అరవింద్ శర్మ, గణేష్ శర్మ, దత్తు శర్మ ల వేదఆశీర్వచనాలతో అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు సోదరులు వద్దిరాజు కిషన్, శశిరేఖ, కుటుంబ సభ్యులు వద్దిరాజు వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరి, డా.జంగిలి వెంకట్ సునీత, వద్దిరాజు శ్రీనివాస్ శిల్ప, తౌడ్ శెట్టి నరసింహారావు పద్మజ దంపతులతో పాటు తదితరులు పాల్గొన్నారు. విజయదశమి దసరా పండుగ సందర్భంగా వరంగల్ లోని ప్రముఖ క్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దేవి శరన్నవరాత్రులను వైభోగవేతంగా నిర్వహించిన ప్రముఖ పుణ్యక్షేత్రలైన హనుమద్గిరి పద్మాక్షి దేవాలయం, మరియు ఆటోనగర్ శ్రీనివాస కాలనీ శృంగేరి శంకర మఠం శారదా దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు వేద వాయిద్యాలతో స్వాగతం పలుకి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణ మండపంలో వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రాలను తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు ఉమామహేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు..

# ఎంబిబిఎస్ సీట్లు సాధించిన ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థినిలు

**భీమదేవరపల్లి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి.**



ఎంబిబిఎస్ సీట్ సాధించిన ప్రభుత్వ గురుకుల పాఠశాల మండలంలోని వంగర డాక్టర్ పీవీ రంగారావు గురుకుల పాఠశాలలో చదువుకున్న బీమదేవరపల్లి మండలం కొప్పుర్ గ్రామ గుడికందుల రజిత తిరుపతి ల కూతురు గుడికందుల మేఘనకు ఆదిలాబాద్ జిల్లా లో ప్రభుత్వ ఎంబిబిఎస్ మెడికల్ సీటు వచ్చింది,సైదాపూర్ మండలం రాయికల్ తండ గ్రామానికి చెందిన బానోతు రమేష్,మమతల రెండవ కూతురు బానోతు శృతిక కు కరీంనగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు వచ్చింది. ఈ సందర్భంగా డాక్టర్ పీవీ రంగారావు గురుకుల బాలికల పాఠశాల మాజీ చైర్మన్ అనపురం రమేష్ గౌడ్ గుడికందుల మేఘన, బానోతు శృతిక. అనపురం రమేష్ గౌడ్ మాట్లాడుతూ... పేదింటి బిడ్డలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం ఆనందంగా ఉందని,వారి తల్లిదండ్రుల శ్రమకు తగ్గ ఫలితం చూపించారని భవిష్యత్తులో వైద్య విద్యలో పిజి లు చేసి పేద కుటుంబాలకు ఆరోగ్య విషయాల్లో సహాయపడాలని సలహాలు సూచనలు చేసి మేఘన,శృతిక లతో పాటు వారి తల్లిదండ్రులకు,వారికి విద్యనందించిన గురువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ అనపురం శ్రీనివాస్ గౌడ్,బానోతు రమేష్, గుడికందుల తిరుపతి, అనపురం సుజాతలు ఉన్నారు.

# మైనర్లకు యదేచ్ఛగా మద్యం విక్రయాలు

**-పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు**
**-దసరా వేల బెల్ట్ షాపులకు జోరుగా అమ్మకాలు.**
**-పిల్లల భవిష్యత్ ఎక్సైజ్ అధికారులకు కనబడడం లేదా**
**-వైన్ షాప్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు.**

**వర్ధన్నపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):**

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలోని ఓ మద్యం షాపు వద్ద మైనర్ బాలుడికి మద్యాన్ని సప్లై చేస్తున్న ఘటన శనివారం చోటుచేసుకుంది. దసరా పండుగ సందర్భంగా మద్యం వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా మద్యం ధరలను పెంచడంతోపాటు బెల్ట్ షాపులకు విక్రయాలు సైతం చేస్తున్నారు. గ్రామాల్లోని బెల్ట్ షాపులకు విచ్చలవిడిగా మద్యాన్ని సప్లై చేయడంతో పాటు మైనర్లకు కూడా మద్యాన్ని అమ్మడం కెమెరాలకు చిక్కింది. మద్యం వ్యాపారులు ఆ బాలుడికి మద్యం ఇవ్వకూడదని విషయం తెలియడంతో బాలుని బ్రాండ్ షాప్ ఎదుట పెట్టి తమ సిబ్బంది చేత మద్యాన్ని బయటకు పంపించి ఆ బాలుడికి ఇవ్వడం దృశ్యాల్లో కనిపిస్తోంది. వర్ధన్నపేట ఎక్సైజ్ అధికారులు బ్రాండి షాపులపై నిఘా పెట్టకపోవడంతో పండుగ వేళ ఇష్టానుసారంగా అమ్మకాలు



జరుపుకున్నట్టుగా తెలుస్తోంది. ఇలా మైనర్లకి మద్యం విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిసిన మాకేంటి భయం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని మద్యం విక్రయించడం వారి అహంకారానికి ప్రతీకగా చెప్పవచ్చు, మరి ఆప్కార్ వారు ఎందుకు స్పందించట్లేదు. ముడుపులేమైనా ముడుతున్నాయా? మరి వీరు పట్టించుకోక పోవడానికి కారణం ఏంటి? చదువుకునే యువత భవిష్యత్ ఖరాబ్ కావడానికి వైన్స్ నిర్వాహకులే కాక, వారిపై చర్య తీసుకోని ఎక్సయిజ్ అదుకారులు కూడా బాధ్యులని తెలుపుతున్న ప్రజలు.

# ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిరికొండ పాత్ర ఆదర్శనీయం

**-సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**

**మొగుళ్లపల్లి అక్టోబర్ 13ప్రజా జ్యోతి:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సిరికొండ మధుసూదనా చారి పాత్రను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డి అన్నారు. ఆదివారం సిరికొండ మధుసూదన చారి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆయన కేక్ ను కట్ చేసి, స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీలకంగా పనిచేసిన ఆయన పాత్ర గొప్పదని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు మయం చేయడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చేదోడు, వాదోడుగా ఉంటూ.. ప్రజల అభిమానాలను చురగొన్న వ్యక్తిత్వం కలిగిన అపార భగీరథుడు, పేదింటి పెద్దమనిషి, ఆపదలో ఉంటే ఆదుకునే ఆపద్బాంధవుడు.. సిరికొండ మధు సూదన చారి నిండు నూరేళ్ల ఆ దేవదేవుని ఆశీస్సులతో కలకలం వర్ధిల్లాలని చదువు అన్నారెడ్డి ఆకాంక్షించారు. భూపాలపల్లిఅంటేనే మధు సూదచారి అనే పేరు తెచ్చుకున్న మంచి మానవత్వం కలిగిన వ్యక్తిని భూపాలపల్లి నియోజకవర్గ



ప్రజలు మర్చి పోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షుడు దానవేని రాములు, బిఆర్ఎస్ నాయకులు దేవనూర్ కుమార్, నల్లభీమ్ జగన్, అరికాంతపు అన్నారెడ్డి, గుడిమళ్ల రమేష్, ఎర్రబాటి మహేందర్ర దితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**-తొమ్మిది రాత్రులు ఘనంగా పూజలందుకున్న దుర్గామాత**
**-ప్రశాంతంగా ముగిసిన దసరా ఉత్సవాలు**

**భీమదేవరపల్లి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల తోపాటు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దసరా ఉత్సవాలు ఘనంగా ప్రశాంతంగా ముగిశాయి.తొమ్మిది రాత్రులు ఘనంగా పూజలందుకున్న దుర్గామాత అమ్మవారు తొమ్మిది రోజులపాటు భక్తులచే విశేష పూజలు అందుకున్న అమ్మలగన్న అమ్మ దుర్గదేవి నవరాత్రి ఉత్సవాలు గంగమ్మ ఒడికి ఆదివారం చేరడంతో ముగిసాయి. మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ తదితర గ్రామాలలో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్దలతో భక్తులు పెద్దఎత్తున పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ భద్రకాళి అమ్మవారిని రాజ రాజేశ్వరీ అవతారం లో అలంకరించారు. అర్చకులు చతుషష్టి సహిత లలితా సహస్రనామార్చన, కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కిషన్ రావు దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కే రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వీరభద్రయ్య ,వినయ్ శర్మ, శరత్ చంద్ర, సందీప్ ,శివకుమార్, శ్రవణ్, సిబ్బంది రవీందర్ ,శ్రీధర్ , రాజు, బిక్షపతి భక్తులు పాల్గొన్నారు.ముగింపు ఉత్సవాల్లో భాగంగా భక్తులు పూర్ణాహుతి అభిషేకాలతో అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రంగు రంగు పువ్వులతో ఏర్పాటు చేసిన వాహనంపై దుర్గాదేవి అమ్మవారిని మేళతాలలతో వాడవాడల ఊరేగింపుతో రాగా మహిళామణులు భక్తి ప్రవృత్తులతో హరతులతో స్వాగతం పాలికి



అమ్మవారి ఆస్సిసులు తీసుకుని కృపకు పాత్రులయ్యారు. అనంతరం అమ్మవారిని ఊరు శివారులోని చెరువులో నిమజ్జనం గవించారు. ఈకార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు. దసరా ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు , వంగర ఎస్సై దివ్య ప్రత్యేక చర్యలు తీసుకుని బందోబస్తును ఏర్పాటు చేశారు.



## శ్రీ నగరేశ్వర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం



**జనగామ జిల్లా అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి ):-**

ఈరోజు విజయదశమి సందర్భంగా శమీ పూజ కార్యక్రమం పట్టణ పురోహితులు బ్రహ్మశ్రీ అప్పయ్య శాస్త్రి సిద్ధాంతి శ్రీకృష్ణమాచార్య ఆధ్వర్యంలో వైభవంగా శమీపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది నీ ఈ సందర్భంగా ఒకరినొకరు జమ్మి పెట్టుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య ప్రధాన కార్యదర్శి బుద్ధ రమేష్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ట్రస్టు సభ్యులు పజ్జూరి జయహరి పోకల లింగయ్య బిజ్జాల నవీన్ పుల్లూరు శ్రీనివాసులు జైన రమేష్ నాగ బండి రవీందర్ ఆరుగుల శ్రీనివాస్ గట్టు వెంకటేశ్వర్లు పజ్జూరి లక్ష్మీనరసయ్య అయిత శ్రీనివాస్ ఉప్పగల రవీందర్ శర్మిరాల ఉపేందర్ నరసింహారావు యమసాని శ్రీనివాస్ బచ్చు రమేష్ రేణిగుంట శ్రీనివాస్ దేవాలయ పూజారులు నరసింహ ప్రసాద్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి మృతి



**మహాముత్తారం,అక్టోబర్ 13. ప్రజాజ్యోతి :**

మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బూసి దేవేందర్ రెడ్డి శనివారం గుండె పోటుతో మరణించాడు. దేవేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించాడు. నాడు పీపుల్స్ వార్ పార్టీ కార్యకర్తగా రమేష్ అన్న, శోభక్క, తాతన్న, ప్లాటూన్ నాయకుడు ప్రభాకారన్నాలతో మంచి సంబంధాలు ఉండి లీగల్ నాయకునిగా ఎదిగి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాడు. మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ బాంబు దాడిలో దేవేందర్ రెడ్డి పై ఫోటో కేసు నమోదైన చరిత్ర ఉంది.అలాగే రేగులగూడెం గ్రామ పంచాయతీలో నాటి పీపుల్స్ వార్ పార్టీ అభివృద్ధి కమిటీ నాయకునిగా పనిచేశారు. చురుకైన నాయకునిగా ఎదిగాడు. దేవేందర్ రెడ్డి గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 250 బోర్లు వేయించారు. గత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ గా పోటీచేసి ఎన్నికయ్యారు. అతని మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మృతుని కుటుంబానికి 50 కెజిల బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి మండలం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :**

పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమండ్ల యశస్వినీ ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం, మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరోజు శివకృష్ణ ఇటీవల కాలంలో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేసిన మండల పార్టీ నాయకులు ఈదులకంటి మహేందర్ రెడ్డిఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు కార్యదర్శి కోల యాకయ్య ఉపాధ్యక్షులు చెడిపాక యాకయ్య కోశాధికారి దురిశెట్టి రాజు గాడి పెల్లి పెంటయ్య



బోయిని సాంబరాజు కొమురయ్య తాళ్ల మైబు రెడ్డి చిర్రా యాకయ్య బెల్లి గణేష్ మహేందర్ రెడ్డి చిర్ర వేణు గూడెల్లి వెంకటయ్య గూడెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


## విశ్వనాథ కాలనీలో ఘనంగా జమ్మి పూజ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శంభునిపేట 41వ డివిజన్ విశ్వనాథ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ప్రాంగణంలో శనివారం దసరా వేడుకలు జమ్మి పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగుర్లపూడి కోటయ్య శర్మ, మరియు కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ ఆధ్వర్యంలో జమ్మి పూజ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధాన పూజారి జమ్మి చెట్టు యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, సిద్ధం నరేష్ కొంతం మోహన్, లింగమూర్తి, సత్యనారాయణ, సాంబయ్య, వాసుదేవ్, సదానందం, పాలకొండ సురేష్, రవికుమార్, సుభాష్, సురేందర్, శ్రీనివాస్, సుధాకర్, దేవేందర్, విద్యాసాగర్, గోపి మరియు ఆలయ అర్చకులు గంగు సతీష్ శర్మ, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్రను మర్యాద పూర్వకంగా కలిసిన కట్ల సదయ్య



**మొగుళ్ళపల్లి అక్టోబర్ 13 ప్రజాజ్యోతి:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐఎన్టియుసి 327 జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య శనివారం రోజు దసరా పండుగ సందర్బంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో భూపాలపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే దసరా పండుగను భూపాలపల్లి విద్యుత్ ఉద్యోగులందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**దేవరుప్పుల అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి):-**

ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిని దేవరుప్పుల మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. త్వరలో తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీ రాములు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు తదితరులున్నారు.

## రాంబాబు బైక్ మెకానిక్ రిపేర్ సెంటర్ ఘనంగా ప్రారంభం



**డోర్నకల్ అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో బైక్ మెకానిక్ మరియు సర్వీస్ సెంటర్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మెకానిక్ రాంబాబు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన బైక్ మెకానిక్ మరియు సర్వీస్ సెంటర్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. బైకులకు వాటర్ సర్వీసింగ్ అన్ని రకాల టూ వీలర్లకు అతి తక్కువ ధరలకే స్పేర్ పార్ట్స్ మా వద్ద లభించునని చెప్పారు. రైతుల తైవాన్ పంపుల రిపేర్ సౌకర్యం కూడా రైతులు వినియోగించుకోవాలని కోరారు, టూ వీలర్ కస్టమర్లు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ యొక్క షాప్ కి సపోర్ట్ చేసిన గ్రామ ప్రజలకు, గ్రామ పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## దుర్గామాత లడ్డు రెండు లక్షల ఒక వెయ్యి రూపాయల కు వేలం



**భీమదేవరపల్లి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :**

దుర్గామాత లడ్డు వేలంలో రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలకు వేలం పాట పాడినట్లు మల్లారం గ్రామస్తులు తెలిపారు. మండలంలోని మల్లారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా నవదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద ఏర్పాటుచేసిన లడ్డు వేలం పాటలో మల్లారం గ్రామానికి చెందిన బొల్లం చిరంజీవి 2,01,000 కు వేలంపాట దక్కించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గత సంవత్సరం దుర్గామాత మండపం వద్ద 1,30,000 కు లడ్డు వేలంపాట పాడినట్లు అదే మండపం వద్ద ఈ సంవత్సరం రెండు లక్షల ఒక వెయ్యి రూపాయలకు గ్రామానికి చెందిన బొల్లం చిరంజీవి పాట పాడి లడ్డును దక్కించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

## ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



**శాయంపేట అక్టోబర్ 13 ప్రజాజ్యోతి :**

ఆదివారం సిరికొండ మధుసూదనా చారి జన్మదిన సందర్భంగా మండలం కేంద్రములో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు మరియు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుర్రం రవిందర్,నిమ్మల మహేందర్, బగ్గి రమేష్ గౌస్ పోడిశెట్టి గణేష్ ప్రభాకర్ సారయ్య అశోక్ రాజ్ మహ్మద్ పైడి కూమార స్వామి ప్రభాకర్ రాజు సది యువజన నాయకులు కొత్తగట్టు సాయిక్రిష్ణ విజయ్ కరుణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

శాయంపేట అక్టోబర్ 13 ప్రజాజ్యోతి :
మండల పరిధిలోని 24 గ్రామాలలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఆదివారంతో ముగిసాయి. శాయంపేటలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఎస్సై ప్రమోద్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చండీ హెూమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై విగ్రహాన్ని ప్రతిష్టించి గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక దేవుని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు. ఎస్ పి టి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాన్ని స్థానిక తాళ్లకుంట చెరువులో నిమజ్జనం చేశారు.

# శ్రీ భద్రకాళి భద్రేశ్వర్ల తెప్పోత్సవంలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర

వరంగల్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :
ఓరుగల్లు భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దసరా పండుగ రోజు హంస వాహన తాటకం మీద నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగ వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాశ్వత దాతగా ప్రతి సంవత్సరం వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. అదేవిధంగా ఆదివారం జరిగిన తెప్పోత్సవ పూజా కార్యక్రమంలో భద్రకాళి భద్రేశ్వర్ల దేవతమూర్తుల విగ్రహాలను హంస వాహనాన్ని వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యుత్ కాంతి వెలుగుల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరం కుటుంబ సమేతంగా నిజరూప అవతారంలో దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేషు భారతి, దేవాలయం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు,మరియు అర్చకులు నాగరాజ్ శర్మ. అరవింద్ శర్మ. గణేష్ శర్మ. దత్తు శర్మ వేద ఆశీర్వచనాలతో అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు



అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు సోదరులు వద్దిరాజు కిషన్ శశిరేఖ కుటుంబ సభ్యులు. వద్దిరాజు వెంకటేశ్వర్లు ఉమామహేశ్వరి, డా.జంగిలి వెంకట్ సునీత, వద్దిరాజు శ్రీనివాస్ శిల్ప,తౌడ్ శెట్టి నరసింహారావు పద్మజ దంపతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా రావణవధ

- ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొండా సురేఖ
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు, బాణాసంచా వెలుగులు

వరంగల్ సిటీ, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి):
వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో దసరా పండుగ రోజున రావణ వధ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ వేడుకలలో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. అంతకుముందు దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విశిష్ట అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రత్యేక అతిథులుగా జగిత్యాల జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కంచ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్ రావు లు పాల్గొని ప్రసంగించినారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణా సంచా వెలుగులతో ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణ వధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. పాలపిట్టను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే



రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ రావణవధ కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలోని ఉర్సు రంగలీల మైదానం తర్వాత ఈ రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, నాయిని అశోక్, డాక్టర్ పోతు దర్శనం, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, భక్కి వంశీ, కత్తెరపల్లి వేణు, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, ఎలుగు అశోక్, పూసల కిరణ్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన నిరు పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం



రాయపర్తి మండలం అక్టోబర్ 13 ప్రజా జ్యోతి :
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి .బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన నీట్ కౌన్సిలింగ్ లో నిరుపేద విద్యార్థి బాలే రమ్య తండ్రి ఎల్లయ్య అనే అమ్మాయి కి సంగారెడ్డి టి.ఆర్.అర్. కాలేజీ లో ఎం.బి.బి.ఎస్ సీట్ పొందిన సందర్భంగా ఆమెను శాలువా తో సన్మానించి, 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు కార్యురి రత్నాకర్ రెడ్డి ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గాదేవి శోభయాత్ర ..





ఆత్మకూరు, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):
ఆత్మకూర్ మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్లో దుర్గాదేవి శరన్నవరాత్రులు శ్రీ వేణు గోపాల స్వామి భజన మండలి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. శనివారం ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం శోభాయాత్ర కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. పురవీధుల్లో దుర్గ విగ్రహాన్ని ఊరేగించారు. కోలాటాలు నృత్యాలు, భజనలతో కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామస్తులు దేవి నవరాత్రులు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ శోభ యాత్ర కార్యక్రమంలో మునుకుంట్ల సతీష్, పరికిరాల వాసు, టీంగిలి కారి సత్యనారాయణ, తనుగుల సందీప్, బూర సాయి మాధవ్, బూర కిషోర్ లతో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.